




# పద్మావతి పెళ్ళి

చిత్రపు హనుమంతరావ్

"మామయ్య ఉత్తరం వ్రాశాడమ్మా" వంటగది గుమ్మం దగ్గరకు వచ్చి నిలబడి అంది.

"ఏమని వ్రాశాడే?" పచ్చడి రుబ్బుతున్న శాంతమ్మ కూతురివైపు చూస్తూ అంది.

"నేను చదవలేదు..."

"కాస్త చదివి వినిపిద్దూ... నేను పనిలో వున్నాను కదా..."

శాంతమ్మ తమ్ముడు రామ్మూర్తిగారు వారానికో ఉత్తరం వ్రాస్తారు. ఆ వుత్తరాల్లో పద్మావతికి విశేషాలు కన్పించవు! పద్మావతి తల్లివైపు విసుగ్గా చూసింది.

"మామయ్య ఉత్తరాల్లో విశేషాలేముంటాయమ్మా... పని అయ్యాక తీరిగ్గా కూర్చుని చదువు... అక్కడ 'పేషంట్లు' కూర్చుని వున్నారు... చాలాసేపు వాళ్ళని కూర్చోబెట్టడం బాగుండదు.."

శాంతమ్మ ఏదో చెప్పబోయింది కాని, అప్పటికే ఉత్తరం గుమ్మం దగ్గర పెట్టి ముందు గదిలోకి దారి తీసింది పద్మావతి.

శాంతమ్మ ఆమెవైపు చూస్తూ 'అమ్మో రాత...' అనుకుంది.

శాంతమ్మ వంట పని ముగించి, గుమ్మం దగ్గరకు వచ్చి చతికిల బడింది. ఆతృతగా కవరు చించి, ఉత్తరాన్ని చదివింది. ఆ వుత్తరం మామూలు ఉత్తరం కాదు! మామూలు క్షేమసమాచారాలే కాక, ఆవిడకు సంతోషాన్నిచ్చే వార్త కూడా వుంది. అది రామ్మూర్తిగారు పద్మావతికోసం వ్రాసిన సంబంధం. ఇలా వ్రాశారాయన:

'మన అమ్మడికి ఇక్కడ ఓ మంచి సంబంధం వుంది. అబ్బాయి ముప్ఫయ్ నాలుగేళ్ళవాడు. అరడుగుల పొడవూ, పొడుక్కు తగ్గ లావూ చూడ ముచ్చటగా మన అమ్మడికి తగినట్టు ఉన్నాడు అతడు 'ఎమ్మే' పాసయ్యాడు. బ్యాంకిలో ఆఫీసరు. నెలకు పధ్నాలుగొందల జీతం... అంతేకాక పల్లెటూర్లో కాస్త పొలమూ ఇల్లూ ఉన్నాయి. అతగాడు ఇంతవరకూ పెళ్ళెందుకు చేసుకోలేదన్న అనుమానం నీకు రావచ్చు. అతగాడికి ఓ అక్కగారూ, నలుగురు చెల్లెళ్ళూ ఉన్నారు. పెద్ద కూతురి పెళ్ళి చెయ్యగానే తండ్రి పోయాడు. ఆ తర్వాత తల్లీ పోయింది. చెల్లెళ్ళ పెళ్ళి చేసేంత వరకూ, తను పెళ్ళి చేసుకోకూడదని తీర్మానించుకున్నాడు. ఆఖరి చెల్లెలి పెళ్ళి రెండు నెలల క్రితం అయింది. ఈ మధ్యనే ఓ స్నేహితుడి ద్వారా పరిచయమయ్యాడు. అతడికి పెళ్ళి కాలేదని తెలియగానే మన అమ్మడికి తగినవాడుగా తోచింది. వెంటనే పెళ్ళి విషయం కదిపి మన అమ్మడి గురించి చెప్పాను— 'అమ్మాయి నచ్చితే చాలండి... వచ్చే శనివారం బయలుదేరి హైదరాబాదు వెడుతున్నాను. ఆదివారం అమ్మాయిని చూస్తాను. వీరా అక్కయ్యగారికి వ్రాయండి, అన్నాడు వెంటనే వారం వర్జ్యం చూసి ఆదివారం సాయంత్రం నాలుగూ అయిదూగంటల మధ్య వెళ్ళమని చెప్పాను. మీరు ఆ సమయానికి సిద్ధంగా ఉండండి

**పెద్దకథ ప్రారంభం!**

నేనే వద్దనుకాని, ఆఫీసు పనితో సతమత మవుతున్నాను రావడానికి వీలుపడదు..."

శాంతమ్మ ఉత్తరాన్ని మళ్ళీమళ్ళీ చదివింది ఆరోజు శనివారమని గుర్తుకొచ్చింది. ఉత్తరం చూడబోతే సోమవారం వ్రాసినది. ఆవిడకు తపాలాశాఖపై ఎక్కడలేనికోపమూ వచ్చింది. 'మద్రాసు నుండి ఉత్తరం హైదరాబాదు చేరడానికి యిన్ని రోజులుకావాలి?' అనుకుంది ఇంకా నయం ఇవాళ్ళైనా అందింది ఉత్తరం అందకుండా రేపు వాళ్ళు వస్తే ఎంతనవ్వుచేటుగా ఉండేది అనుకుంది మళ్ళీ. శాంతమ్మ రాబోయే పెళ్ళి కొడుకును గురించి ఆలోచనల్లో పడింది అతడు బ్యాంకిలో ఆఫీసరు... పద్మలాగే పొడుగ్గా చూడ ముచ్చటగా ఉంటాడు వయసు వారకూడా సరిపోతుంది! 'ఈ సంబంధం కుదిరితే బాగుండును' అనుకుని నిట్టూర్చింది.

పన్నెండున్నర గంటకు పద్మావతి వచ్చి తల్లి పక్కన కూర్చుంది. తల్లిమెడచుట్టూ చేతులు వేసి, ఆవిడ భుజంపై తలవాల్చుతూ

"ఏమిటమ్మా అంతగా ఆలోచిస్తున్నావ్?" అంది

శాంతమ్మ కూతురి ముఖంలోకి చూస్తూ

"మామయ్య ఉత్తరంలో విషయాన్ని గురించి..." అంది.

"అంతగా ఆలోచించాల్సిన విషయం ఏమిటి వ్రాశాడమ్మా..."

శాంతమ్మ జవాబు చెప్పలేదు రామ్మూర్తి గారి ఉత్తరాన్ని ఆమె చేతికిచ్చింది.

పద్మావతి రెండు నిముషాల్లో ఉత్తరాన్ని చదివి, తేలిగ్గా నవ్వింది:

"ఇందులో అంతగా ఆలోచించాల్సిన విషయమేమిటో అర్థం కావడంలేదు"

"వాడు వ్రాసిన సంబంధం..."

"ఆ విషయాన్ని గురించి ఎక్కువగా ఆలోచించకమ్మా... ఇప్పటికి అయిదుగురు వచ్చారు... నీ మాట కాదనలేక వాళ్ళ ముందు బొమ్మలా కూర్చున్నాను..."

"పెళ్ళిచూపులు లేకుండా ఎలాగే తల్లీ... నిన్ను వాళ్ళు చూడాలి... నువ్వు వాళ్ళని చూడాలి... ఇద్దరూ ఇష్టపడాలికద..."

"పెళ్ళిచూపుల సంగతి కాదమ్మా... అయిదు సార్లూ నాకు సంబంధం కుదురుతుందని అన్పించలేదు.. నువ్వు మాత్రం గాలిమేడలు కట్టేశావు... ఆతర్వాత దిగులుపడి ఆరోగ్యాన్ని చెడగొట్టుకున్నావు... పెళ్ళి కోసం నేనేం తపించిపోవడం లేదమ్మా... నాబెంగల్లా నీ ఆరోగ్యాన్ని గురించే..."

"నాకేమయిందిప్పుడు? రాయిలా వున్నాను... నాబెంగల్లా నీ పెళ్ళిగురించే... నీ పెళ్ళయితే నాకే బెంగా వుండదు... నా బాధ్యత తీరిపోతుంది. ఈ సంబంధం తప్పకుండా కుదురుతుందని అన్పిస్తోంది, వచ్చే నెలలో ముహూర్తాలున్నాయట..."

తల్లి అమాయకత్వానికి పద్మావతి నవ్వింది.

"అదే వద్దంటున్నానమ్మా... వాళ్ళింకా నన్ను చూడలేదు సరేననలేదు... అప్పుడే నువ్వు ముహూర్తాలవరకూ వెళ్ళిపోయావు"

"ఈ సంబంధం తప్పకుండా కుదురుతుంది. వచ్చేనెలలో పెళ్ళి..." పెళ్ళనగానే ముప్పయేళ్ళ డాక్టరు పద్మావతికి సిగ్గు ముంచుకొచ్చింది. తల్లిగుండెలో ముఖాన్ని దాచేసుకుంది. కూతురి తల నిమురుతూ 'ఉత్తవెర్రిపిల్ల' అనుకుంది శాంతమ్మ.

"భోజనానికి పద.. పొద్దున్ననగా కాఫీ తాగావు... నీకు ఆపేషంట్లుంటే తిండీ, తల్లి ఏమీ గుర్తుకురావు..."

పద్మావతి లేచి చేతులు, కాళ్ళూ కడుక్కుని వచ్చి కూర్చుంది. శాంతమ్మ అప్పటికే వడ్డించింది.

"పచ్చడి సరిగ్గా నలగలేదమ్మా.."

"ఈ పూటకి తినేద్దూ తల్లీ.. రామం ఏం వ్రాశాడోనన్న ఆలోచనతో బుర్ర పనిచేసింది కాదు... కాస్త కూర కలుపుకో..." అంటూ మరికాస్త కూర వడ్డించింది. పద్మావతి కళ్ళింతలు చేసుకుని, గుండెలమీద చెయ్యివేసుకుని "ఇప్పటికే ఎక్కువ తిన్నానమ్మా... మళ్ళీ కూర వేశావ్..." అంది.

"నీమొహం...నువ్వేంతిన్నావో నాకు తెలుసుగాని ముందు కాస్త కూర కలుపు.." శాంతమ్మ గద్దించింది.

పద్మావతి తల్లిమాట కాదనలేకపోయింది. 'దీనిది మరీ నాజూకు ఒంటి...కొసరి కొసరి వడ్డించి, లాలిస్తూ మధ్యమధ్య గద్దిస్తూంటే నాలుగుమెతుకులు కొరుకుతుంది. రేపొద్దున్న పెళ్ళయ్యాక దీన్నెవరు లాలిస్తారు? బుజ్జగిస్తారు?...' అనుకుంది శాంతమ్మ

భోజనమయ్యాక, పద్మావతి కాసేపు దినపత్రిక చూస్తూ వాలుకుర్చీలో కూర్చుంది. దృష్టిని దానిపై నిలపినా, మనసును మాత్రం దానిపై లగ్నం చెయ్యలేకపోయింది. రాబోయే పెళ్ళికొడుకు ఆమె మనసు నంతనూ ఆక్రమించుకున్నాడు చూడముచ్చటైనవాడు; బ్యాంకిలో ఆఫీసరు... అతడికి కావాల్సింది అందకత్తే, గుణవంతురాలూ యేనా? తనను అందరూ అందకత్తే అనుకుంటారు; 'మంచిది' అన్న పేరు తెచ్చుకుంది. 'మెడిసన్' చదువుతున్నప్పుడు, క్లాసుమేటు రవి ప్రేమించానంటు వెంట బడ్డాడు. 'హౌస్ సర్జను'గా' వున్నప్పుడు జూనియర్ డాక్టరు శేఖరం ప్రేమించానన్నాడు. వాళ్ళిద్దరూ పెళ్ళిచేసు కోడానికి సిద్ధపడ్డవారే తను నిరాకరించింది. వాళ్ళిద్దరే ఏమిటి? తనక్లాసువాళ్ళు, సీనియర్లు, హౌస్‌సర్జన్లు, జూనియర్ డాక్టరు తన వైపు కళ్ళింతలు చేసుకుని చూసేవారు! తను వాళ్ళవైపు చూస్తే చాలు, జన్మ తరించినట్లు ప్రవర్తించే వారు! చేసుకుంటానంటే వాళ్ళలో చాలామంది ముందుకు వచ్చేవారు! తనెన్నడూ ఎవరినీ ప్రేమించలేదు ఏకాగ్రతని చదువునుండి, వృత్తినుండి మరల్చలేదు రేపు వస్తున్న అతనికి తను డాక్టరని తెలుసా? తెలిసే వస్తున్నాడా? అతనికి డాక్టరుని చేసుకోగల చొరవవుందా? అప్పుడూ, అప్పుడూ ఓ పెళ్ళికొడుకు తనను చూడ్డానికి రావడమూ, తను బొమ్మలా అలంకరించుకుని అతడి ముందు కూర్చోవడం, అతడు తనను నఖశిఖ పర్యంతం చూసి కాఫీ, ఫలహారాలు సేవించి వెళ్ళడం... నాలుగైదురోజులకు వాళ్ళదగ్గరనుండి మరో సంబంధం చూసుకోమన్న సలహాతో ఉత్తరం రావడం... జరుగుతున్నదే! ఆలోచిస్తూనే నిద్రలోకిజారిపోయింది పద్మావతి.

శాంతమ్మ పనిమనిషిచేత ఇల్లు శుభ్రం చేయించడానికి పూనుకుంది. బూజులు దులిపించింది. ఇల్లు కడిగించింది గుమ్మాలకి పసుపు రాయించి, కుంకుమ బొట్లు పెట్టించింది. నాలుగుగంటలకు నిదలేచిన పద్మావతి తల్లి చేస్తున్న అర్భాటాన్ని చూసి నవ్వుకుంది. తనను చూసుకోడానికి ఎవరైనా వస్తున్నప్పుడు ప్రతిసారీ తల్లి ఇంత ఆర్భాటమూ చేస్తుంది! పద్మావతి స్నానం చేసి, బట్టలు మార్చుకుంది తల్లి యిచ్చిన కాఫీ ఫలహారాలు తీసుకుని ముందు గదిలోకి

"హరిఫల" ప్రశస్తి — ధర్మపథం — బులుసు వెంకటరమణయ్య

ఫలవృక్షాలలో ఉసిరికచెట్టు విష్ణుదేవునికి మిక్కిలి ప్రీతిపాత్రమైనది. అందువల్లనే దానికి "హరిఫల" వృక్షమనే పేరు వచ్చింది.

గృహావరణంలో మరే వృక్షం సంగతి ఎలా ఉన్నా, ఉసిరికచెట్టు ఉంటే చాల మంచిది. ఉసిరికచెట్టున్న ఇంట్లో లక్ష్మి తాండవమాడుతుంది. ఆగృహంలో అమంగళం అశుభం ఉండవు.

పరగడుపున మరేదితిన్నా శరీరానికి మంచిదికాదు. కాని ఆమలకం ఆరోగ్యమైనది. "అభుక్త్వామలకం పథ్యం" అని అంటారు. ఉసిరిక నూనె తలకు రాచుకుంటే ఎంతో మంచిది. వేడిని తగ్గించి చలవ చేస్తుంది. ఏకాదశినాడు ఉపవాసం చెయ్యక పోయినా— ద్వాదశినాడు భోజనంలో ఉసిరిక కాయను చేరిస్తే ఏకాదశి ఫలం లభిస్తుందని చెప్తారు. ఉసిరిక మూలంగానే వృద్ధుడైన చ్యవనమహర్షి యువకుడైనాడట!

కార్తికమాసంలో దామోదరుడు ఉసిరిక పైన అవహించి ఉంటాడు. ఆ మాసంలో ఉసిరికను పూజించి ఉసిరిక చెట్లనీడల్లో వనభోజనాలుచేసే ఆచారం ఇప్పటికిన్నీ కొన సాగుతున్నది.

ఆదిశంకరులు ఒక బీదరాలింటికి భిక్ష కోసం వెళితే—ఇంట్లో మరేమీ లేనందున ఒక ఉసిరికాయ భిక్షా పాత్రలో వేసిందట! తర్వాత ఆయన ఆమె దారిద్ర్యానికి చాలా బాధపడి, లక్ష్మీదేవిని ప్రార్థించి, ఆ గృహంలో కనక వర్షం కురిసేటట్లు చేశాడు. ఉసిరికాయ ప్రభావమేయిది!

దేవలోకంలో కుబేరునికి ప్రియమైన వృక్షం యిది! ఉసిరికచెట్టును పూజిస్తే కుబేర సంపద లభిస్తుందనే నమ్మిక మన పూర్వులకుండేది.

దీని మహాత్మ్యమును గురించి మరొక చిన్నకథ ఉన్నది. ఒకబాటసారి ప్రయాణంచేస్తూ చేస్తూ, మిక్కిలి అలసిపోయి, దారిలో ఉన్న ఒక ఉసిరికచెట్టు నీడను విశ్రాంతి తీసుకున్నాడు. కొంతసేపటికి నిద్రవచ్చి, అక్కడనే పండుకొన్నాడు. దురదృష్టవశంవల్ల ఒక పాముకరచి అతడు మరణించాడు. మరణించిన వెంటనే అతని కళేబరాన్ని పీకుకొని తినడానికి భూతాలు సిద్ధపడ్డాయి. కాని, అతని శరీరాన్ని అవి సమీపించలేకపోయాయి. దీనిని చూచిన ఆ ప్రాంతంలోని మహర్షులు మిక్కిలి ఆశ్చర్యపోయారు. విష్ణుదేవునికి ప్రియమైన ఉసిరిక చెట్టుక్రింద ప్రాణాలు విడవడంవల్ల—శ్రీహరి కృపకారణంగా ఆ బాటసారికి ఉత్తమగతి లభించినది. దీనివల్ల ఉసిరికచెట్టును ఇంటి ఆవరణలో నాటి, పెంచితే పుణ్యమూ, పురుషార్థమూ లభిస్తా యని గ్రహించవలసి ఉన్నది.

---

వెళ్ళబోతూంటే "నీ 'పేషంట్స్'ని రేపు రావద్దని చెప్పు—అంది శాంతమ్మ.

"అతడు వచ్చేది సాయంత్రంకద... సాయంత్రం వద్దని చెబితే సరిపోదా ?..."

"నీ మాటేగాని, నామాట తలకెక్కదా? అయ్యోతల్లి ఎందుకు చెబుతోందోనన్న ఆలో చనైనా లేదునీకు..."

శాంతమ్మ కోపం తెచ్చుకుంది. పద్మావతి నవ్వి, "కోపం తెచ్చుకోకే అమ్మా... పొద్దున్న నాకు పనేముంది ?..." అంది.

"నీకు తలంటు పొయ్యాలి..."

"సరేలేవే అమ్మా... 'అర్జంటు కేసుల' వాళ్ళను పొద్దున్నరమ్మంటాను... వాళ్ళను అరగంటలో పంపేస్తాను సరేనా?..."

శాంతమ్మ మాట్లాడలేదు. పద్మావతి వెనక్కి వచ్చి గారంగా

"సరేననవే అమ్మా..." అంది.

శాంతమ్మ నవ్వేసింది. పద్మావతి ముందు గదిలోకి వెళ్ళిపోయింది. కూతురు తిరిగి లోపలకు వచ్చేది తొమ్మిది గంటలకేనని శాంతమ్మకు తెలుసు.

ఆ రాత్రిచాలాసేపటివరకూ శాంతమ్మకు నిద్రపట్టిందికాదు. ఈ సంబంధమైనా అయితే బావుండునని చాలాసార్లు అనుకుంది,

# పద్మావతి పెళ్లి

పద్మావతి ఆలోచిస్తూ పడుకుంది. ఆమె కళ్ళ ముందు గతమంతా మెదిలింది.

వెంకట్రామయ్య గారి స్వస్థలం రాజమండ్రి. ఆయనకు అక్కడో డాబాయిల్లు, చాగల్లులో రెండెకరాల మాగాణీ పొలమూ ఉన్నాయి. ఆయన భార్య శాంతమ్మ. ఆవిడకు చాలాకాలం వరకూ కడుపు పండిందికాదు. పెళ్ళయిన పదిహేనేళ్ళకి పద్మావతి పుట్టింది. వెంకట్రామయ్యగారు ఉద్యోగరీత్యా చాలా వూళ్ళుతిరిగి, ఆఖర్న 'సెక్రటేరియట్'లో 'సెక్షను ఆఫీసరు'గా హైదరాబాదు చేరారు.

పద్మావతిపుట్టడమే అందంగా పుట్టింది. లేకలేక పుట్టిన పిల్ల కావడం వల్ల అల్లారు ముద్దుగా పెరిగింది. పద్మావతి చురుకైనదీ, తెలివైనదీ కావడంవల్ల ప్రతిక్లాసూ 'ఫస్టు' గానే పాసవుతూ వచ్చింది. వెంకట్రామయ్య గారు ఆమె చదువు విషయంలో అమితశ్రద్ధ వహించేవారు. ఆయన ఈ కాలపు మనిషి. శాంతమ్మ ఈ కాలపు మనిషయినా, పాత కాలపు భావాలు ఆమెలో జీర్ణించుకు పోయి నాయి! అందువల్లనే పద్మావతి వ్యక్తురాలు కావడంతోనే పెళ్ళి చేసేయ్యాలంది. పద్మావతి చదువుకుంటానంటే వెంకట్రామయ్య గారు కాదనలేదు; పైపెచ్చు శాంతమ్మను సమాధానపరిచారు. 'పి. యు. సి' 'బయో—లాజికల్ సైన్సెస్'తో 'ఫస్టుక్లాసు'లో పాస యింది. నలుగురూ ఆమెను 'మెడిసిన్' చదవ మన్నారు. ఆమె కూడా ముచ్చట పడింది. శాంతమ్మ 'ఆచదువు మనయింటా వంటా లేదని' మొత్తుకున్నా వెంకట్రామయ్యగారు వినలేదు. పద్మావతి 'మెడిసిన్' లోచేరింది. వెంకట్రామయ్యగారు 'అసిస్టెంట్ సెక్రటరీ' అయ్యారు. రాజమండ్రిలో యిల్లూ, చాగల్లులో పొలమూ అమ్మేసి 'విజయనగర్ కాలనీలో' 'హౌసింగ్ బోర్డు' యిల్లు కొన్నారు. ఇంటిచుట్టూ విశాలమైన పెరడువుంది. ముందుగది; వరండా... వెనుక రెండు పడగ్గదులూ, భోజనాలగిదీ, వంటిల్లూ మొదలైనవి ఉన్నాయి.

పద్మావతి అందమైనది. అయిదడుగుల నాలుగంగుళాల పొడవు. పసిడి ఛాయ. కోల ముఖం. కలువ రేకుల్లా విశాలమైన కళ్ళు. మృదువైన నాసిక. ఎత్తయిన రొమ్ములు.. పిరుదుల వరకూ వత్తయిన తలకట్టు... మళ్లీ మళ్ళీ చూడాలనిపించే రూపం ఆమెది. 'మెడిసిన్'లో చేరినా ఆమె అలంకరణలో

మార్పు లేదు. 'బెల్ బాటమ్ 'పేంట్లు' వెయ్యలేదు; లుంగీలు కట్టలేదు; 'మేక్సీలు' వెయ్యలేదు; 'బ్రాడ్‌నెక్' జాకెట్లు వెయ్యలేదు. నిండుగా చీర కట్టుకుని; క్లోజ్‌నెక్ జాకెట్లు వేసేది. జడల్లుకుని పువ్వులు తురుముకునేది 'హైహీల్సు' చెప్పులు కాకుండా మామూలు చెప్పులే వేసేది. ఆమె వేషధారణ చూసి తోటి విద్యార్థినులు 'అమ్మమ్మ' అనుకునే వారు; ఆమెఅందాన్ని చూసి ప్రేమలో పడ్డ తోటి విద్యార్థులకు 'హౌస్ సర్జన్'లకు; 'జూనియర్ డాక్టర్ల'కు ఏ విధమైన 'రెస్పాన్సు' ఉండేది కాదు! వాళ్ళు విసుగెత్తి 'జడపదార్థ' మనుకునే వారు. ఎల్లవేళలా ఆమె ఏకాగ్రత చదువు పైనే వుండేది. అందువల్లనే ప్రతీ సంవత్సరమూ ఫస్టుగానే వచ్చేది. ప్రొఫెసర్లు ఆమెను ఎంతగానో అభిమానించేవారు. అందులో సీతాదేవి మరీనూ. ఆవిడ పద్మావతికన్నా ఏడెనిమిదేళ్ళు పెద్దది. 'ఎమ్ డి.' 'పీడియాట్రిక్స్'తో పాసయింది. ఆవిడ కాలేజీలో 'ఎసిస్టెంట్ ప్రొఫెసర్'. హాస్పిటల్లో 'ఎసిస్టెంట్ సివిల్ సర్జన్'. ఆవిడ అంటూండేది. 'నాకు ప్రతి సంవత్సరమూ కొత్త స్టూడెంట్సు' వస్తుంటారు; పోతూంటారు కానీ నీలాంటి 'స్టూడెంట్సు' అరుదు పద్మవతీ' అని.

పద్మావతి 'ఎమ్. బి. బి. ఎస్' పూర్తి చేసి, 'హౌస్ సర్జన్'గా చేరింది. అది పూర్తయింది. వెంకట్రామయ్యగారు 'రిటైర'య్యారు. కూతురుకి పెళ్ళి సంబంధాలు చూడసాగారు. ఒకసారి పద్మావతి సీతాదేవి దగ్గరకు వెళ్ళినప్పుడు 'ఏం చేస్తున్నావు పద్మావతీ' అందావిడ. పద్మావతి 'ఏమీ చెయ్యడం లేద'ని చెప్పాక ఆవిడ నొచ్చుకుంది. 'నీకు అపూర్వమైన మేధా సంపత్తి వుంది పద్మావతీ... ఇంత చదువూ చదివి, గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నావా?... నీ చదువు ప్రజలకు ఉపయోగ పడాలి కద... పెళ్ళయ్యాక భర్తకి ఇష్టం లేకపోతే అది వేరే సంగతి... కనీసం అప్పటి వరకైనా 'ప్రాక్టీసు' పెట్టు...' అంది. పద్మావతి తండ్రితో 'నాన్నా... పెళ్ళయ్యేంత వరకూ యింట్లో ఖాళీగా కూర్చోవడమెందుకు... అంతవరకూ యింట్లో 'క్లినిక్ పెట్టుకుంటాను' అంది. వెంకట్రామయ్యగారు కాదనలేదు. ఎందువల్లనంటే వరుడు మార్కెట్టులో దొరికే కూరగాయ కాదు! 'ఎమ్. బి. బి ఎస్' పాసయిన తన కూతురికి; అందమూ. గుణగణాలూ వున్న తన కూతురికి సరైన జోడీని వెతకడానికి 'టైము' పడుతుంది!

పద్మావతి 'ప్రాక్టీసు' పెట్టింది. ముందు గదిని 'క్లినిక్' గా మార్చుకుంది. వరండాలో 'పేషంట్లు' కూర్చోడానికి వీలుగా బల్లలు వేయించింది. ఉదయం ఏడుగంటలకు వచ్చి రాత్రి తొమ్మిదింటి వరకూ వుండేలా ఓ పనిపిల్లను కుదుర్చుకుంది. దాని పేరు సుబ్బులు. పధ్నాలుగేళ్ళ వయసుంటుంది. తనకు కావాల్సినవి అందిస్తూ వుండడమే కాక 'టెంపరేచర్' చూడ్డమూ, 'సిరెంజ్ స్టెరిలైజ్' చెయ్యడమూ మొదలైనవి నేర్పింది. పద్మావతి 'పేషంట్ల'ను చూడ్డానికి బయటకు వెళ్ళినప్పుడు, ఆఫీసరు వెనకనడచే 'డవాలా' బంట్రోతులా' 'మెడికల్ చెస్టు' పట్టుకుని ఆమె వెనుక వెడుతుంది!

కొద్దినెలల తర్వాత వెంకట్రామయ్యగారికి హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. ఆయన్ను ఉస్మానియాహాస్పిటల్లో చేర్పించింది పద్మావతి. పేరు ప్రఖ్యాతులున్న 'స్పెషలిస్టు' లు ఎంతగా ప్రయత్నించినా, ఆయన ప్రాణాన్ని నిలబెట్టలేక పోయారు. 'డాక్టరునై వుండి నాన్నను రక్షించుకోలేక పోయాన'ని కుమిలి పోయింది పద్మావతి. శాంతమ్మ విచారానికి హద్దులేదు. భర్తపోయాడని ఓ ప్రక్కవిచారం; మరోప్రక్క వున్న ఒక్క కూతురికీ పెళ్ళికాలేదన్న దిగులు మరోప్రక్క. ఆయన వుండగానే దీని పెళ్ళయితే తనకీ బెంగ వుండేదికాదు. 'ఈ డాక్టరు చదువు మన యింటావంటా లేదు. లక్షణంగా పెళ్ళి చెయ్యండి' అంటే విన్నారు కాదు.


రోజులు గడిచిన కొద్దీ పద్మావతి 'ప్రాక్టీసు' రానురాను పుంజుకుంది. సీతాదేవి చాలా సంతోషించింది.

ఇంటికి వచ్చిన బంధు మిత్రులతో కూతురి పెళ్ళి విషయమే మాట్లాడేది శాంతమ్మ. తమ్ముడికి వ్రాసిన ప్రతీ ఉత్తరంలోనూ పద్మావతి పెళ్ళి విషయమే వ్రాసేది.

రేండేళ్ళు గడచినాయి. సీతాదేవి సలహాపై పద్మావతి 'ఎమ్. డి' 'పిడియాట్రిక్స్'లో చేరింది. పొద్దున్న పదింటి వరకూ 'క్లినిక్'లో కూర్చుని, ఆ తర్వాత భోజనం చేసి కాలేజికి వెళ్ళేది. సాయంత్రం కాలేజి నుండి యింటికి వచ్చాక ఓ గంట విశ్రాంతి తీసుకుని 'క్లినిక్'లోకి వెళ్ళి రాత్రి ఎనిమిదింటివరకూ కూర్చునేది.

పద్మావతి ఎమ్. డి. పాసయింది.

పద్మావతి దగ్గరకు వచ్చే పేషెంట్లు వివిధ రకాల మనస్తత్వాలు కలవాళ్ళు. కొందరు ధనవంతులు మందులకు ఎంత డబ్బయినా ఖర్చుపెట్టేవారు కాని డాక్టరు 'ఫీజు' దగ్గరకు వచ్చేసరికి కొసరి కొసరి ఇచ్చేవారు! వాళ్ళను చూసి నవ్వుకునేది పద్మావతి. ఇక బీదవాళ్ళు తగిన 'ఫీజు'



ఇవ్వలేక పోయినందుకు బాధపడేవారు. వాళ్లకు తనకు వచ్చిన 'ఫ్రీ సాంపిల్స్' ఉచితంగానే ఇచ్చేది. వాళ్లు ఇచ్చినది సంతోషంతో పుచ్చుకునేది. తన దగ్గరకు వచ్చే 'పేషంట్ల' దగ్గర డబ్బు గుంజాలనే మనస్తత్వం కాదామెది.

'డాక్టరు తల్లీ... నా పిల్లాడిని రక్షించావమ్మా... నీ మేలు మరువలేనమ్మా...'

'నా ప్రాణం పోసేవమ్మా డాక్టరమ్మా, నే చచ్చిపోతే నా పిల్లలు దిక్కులేనివాళ్లయి పోయేవారు. చచ్చి నీ కడుపున పుడతానమ్మా...'.

'తల్లీ, బిడ్డల్ని రక్షించావమ్మా ఆపిల్లకి నీపేరు పెట్టుకుంటామమ్మా...' ఇలాంటి మాటలు విన్నప్పుడు పద్మావతి పెదవులపై చిరునవ్వు మెదులుతుంది.

కొంతమంది నవ దంపతులు వచ్చేవారు. భర్త ముఖంలో ఆత్రుత; భార్య ముఖంలో సిగ్గు. పద్మావతి ఆమెను పరీక్ష చేసి, అతడితో 'మీరు తండ్రి కాబోతున్నారని' చెప్పినప్పుడు; అతగాడి ముఖంలో ఏదో

# పద్మావతి పెళ్లి

సాధించినప్పటి సంతోషం. ఆమె ముఖంలో ఓ విధమైన తృప్తి. నవ దంపతుల్ని చూసినప్పుడు పద్మావతి మనసు పెళ్లివైపు మళ్లేది. తనకూ భర్త, ఇల్లూ, ముద్దులొలికే పిల్లలూ కావాలి. తనను చేసుకుంటామంటూ వచ్చినప్పుడు, ఆ బాధ్యత తండ్రిపై వేసింది. తనకు తానుగా తన భాగస్వామిని ఎన్నుకునే చొరవా సాహసమూ లేవు. తను డాక్టరయ్యాక తండ్రి ఒకటి రెండు సంబంధాలు చూశాడు. అది ఆయనకే నచ్చలేదు. తనను వాళ్లకు చూపించనే లేదు!

ఇంతవరకూ పద్మావతిని అడుగుతూ చూసుకుని వెళ్లారు. వాళ్లలో ఇద్దరు డాక్టర్లు. అందులో ఒకతను ఎమ్. బి. బి. ఎస్. అతడికి పద్మావతి నచ్చింది. అతడి తండ్రి కట్నం కోరలేదు కాని, 'ఎంబాసిడర్' కారూ భార్యా భర్తలు కలిసి ఆధునికమైన 'నర్సింగ్ హోం' పెట్టుకోడానికి నూతన వైద్య పరికరాలూ, 'ఫర్నిచరూ' కోరడమేకాక, ఇల్లు తన కొడుకు పేర రాసియ్యాలన్నాడు! మరొకతను ఎమ్. ఎస్ పాసయ్యాడు. 'ఫారిన్' వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నాడు అందువల్ల అతడికి యాభైవేల కట్నం కావాలి! పద్మావతికి వాళ్లపై ఎక్కడాలేని అసహ్యము వేసింది. వైద్యవృత్తి ఎంతగౌరవప్రదమైనది! ఆ చదువు చదివినందువల్ల క[illegible] మార్కెట్లో వాళ్ల 'రేటు' అంతగా పెరిగిపోవాలా? ఏమయినా అంటే 'మావాడి చదువుకి ఎంతఖర్చు పెట్టాం' అంటారు తనూ ఆచదువే చదివిందనీ, 'తన చదువుకీ అంత ఖర్చయిందని' ఆలోచించరు! ఒక్కొక్క ముగ్గురూ — ఓ ఇంజనీరు, ఓ బ్యాంకిలో ఆఫీసరు, ఓ కంపెనీలో ఆఫీసరు వాళ్ళు పిల్ల నచ్చలేదని ఎలా అనగలరు? పద్మావతికి అందానికి తగ్గట్టు సుతిమెత్తని మనసుంది. ఆమె కళ్లలో పసితనపు అమాయకత్వంవుంది. స్వరంలో వీణారవపు మధురిమ వుంది. పెదవులపై ఎల్లవేళలా చిందు



గిసికత్తెలాగే ననుకుంటే అదొందు వంట చెయ్యటంలో అందెవేసిన చెయ్యి. తనువుల్ని ఎలా పెంచుకోవాలో ఆమెకు బాగా తెలుసు. అయితే వాళ్ళు ముగ్గురూ ఎందుకు వచ్చి చూశారు? నిజంగా జాతకాలు కుదర లేదా? అది దు విషయం ఓ డాక్టరుని నేను నే ధైర్యం వాళ్ళకు లేదు డాక్టరు ఎలా వుంటుందోనని చూడ్డానికి వచ్చారేమో? వాళ్ళకు నచ్చనిది ఆమె చదివిన దువు!

పద్మావతి సీతాదేవిదగ్గరకు అప్పుడప్పుడు వెళ్తూనే ఉంటుంది వెళ్ళినప్పుడల్లా! ఇంక పెళ్ళిచేసుకో పద్మావతీ ఎంతడాక్టర్లమయినా, మనకూ భర్తా, పిల్లలూ, యిల్లూ వుండాలి. అవి లేకపోతే జీవితానికి నిండే లేదు! అంటుంది పద్మావతి సిగ్గుపడుతూ, 'చేసుకోవాలనే అనుకుంటున్నాను మేడమ్‌గారు' అంటుంది ఇంకా ఎప్పుడు? అంటుంది సీతాదేవి పద్మావతి తనను చూసుకువి వెళ్ళిన వాళ్ళను గురించిచెబుతుంది. తనను చూసుకొని వెళ్ళిన డాక్టర్ల కట్నం కానుకల విషయంలో కోరికల గురించి చెప్పినప్పుడు సీతాదేవి నిట్టూర్చి 'డాక్టర్లు కొందరు ఆ వృత్తికే మచ్చ తెస్తున్నారు. నా సలహా ఏమిటంటే పద్మావతి...నువ్వు మాత్రం డాక్టరిని చేసుకోకు..' అంది సీతాదేవి 'ఎమ్.డి' పాసయినా, కాలేజీలో 'ఎసిస్టెంటు ప్రొఫెసరు'గానూ, హాస్పిటల్లో 'ఎసిస్టెంట్ సివిల్‌సర్జన్' గానూ ఉంటూన్నా, ఆమె తండ్రికి కట్నం ఇవ్వడం తప్పలేదు. పాతికవేల కట్నం, కారు, 'క్లినిక్' పెట్టుకోడానికి వేరే డబ్బు యిచ్చాడు— సీతాదేవి భర్త కృష్ణమూర్తి 'ఎమ్. బి. బి. ఎస్' మాత్రమే. అయినా అతడు 'క్లినిక్'లో కూడా సీతాదేవి భర్తగానే మసలుతాడు! ఆవిడను స్వంతంగా వైద్యం చెయ్యనీయడు. ప్రతీ విషయంలోనూ సలహాలిస్తాడు. ఆమెకు అసలు వైద్యమే తెలియనట్లు ప్రవర్తిస్తాడు. పేషంట్లముందు ఆమెను 'కంపౌండరు'లా చూస్తాడు. 'సిరెంజ్ స్టెరిలైజ్' చెయ్యడం ఆమె వంతయితే, 'ఇంజెక్షన్' యివ్వడం అతడి వంతు! అతడు తాళి కట్టిన భర్త, లోలోపల ఎంత బాధపడ్డా, సీతాదేవి నోరు మెదపదు!

(ఇంకా వుంది)

# డాక్టర్ సలహాలు

—డా॥ కె వెంకటేశ్వరరావు

### వి. వి. ఎల్. కృత్తివెన్ను

నాకు తరచు నోటిపూత వస్తుంది. విరోచన బద్ధకము నోటికి రుచిలేక పోవుట ఉన్నది. దీనికి ఏమి వాడమంటారు.

తరచు నోటిపూత రావటానికి బికాంప్లెక్స్ విటమిన్లలోపంతోబాటు ఫంగస్ ఇన్‌ఫెక్షన్ ముఖ్య కారణం అవుతుంది.

బికాంప్లెక్స్‌లో గూడా విటమిన్ బి—2 అయిన రిబోఫ్లేవిన్ లోపంవల్ల ఎక్కువగా నోటి పూత వస్తుంది.

రిబోఫ్లేవిన్ ఇంజక్షన్, మాత్రలు వాడటం, నోటికి పైపూతగా డిక్వాడిన్ పెయింట్ పూయటం, ఆకుకూరలు ఎక్కువగా తినటం మొదలయిన వాటి వల్ల మీనోటిపూత త్వరగా నయమవుతుంది. కొబ్బరి పాలు, కామంచి ఆకురసం, పచ్చబియ్యపు జావవల్ల కూడా ఈ పూత త్వరితంగా నయమవు తుంది.

### కె. ఎస్. గుడివాడ

మాపాపకు ఇప్పుడు 3 నెలలు. పుట్టినప్పటినుండి రోజూ 4, 5 సార్లు విరోచనము అవుతుంది పగలు 3, 4 గంటలు నిద్రపోతుంది. రాత్రి 12 గం.లు దాటితేగాని నిద్రపోదు. పాపకు తల్లిపాలే ఆహారము. తరచు వాయువు విడుస్తుంది. పగలు ఎక్కువసేపు నిద్రపోకపోయినా రాత్రి 12 గంటల దాకా మేల్కొని వుండటానికి, ఈ వాయువు విడవ టానికి ఏమైనా సంబంధము ఉన్నదా?

3 నెలల పిల్లలకి రోజుకి 4, 5 సార్లు విరేచనం అవటం చాలా సహజం. పాప రాత్రి 12 గం.ల వరకూ మేల్కొని ఉండటానికి, వాయువు రావటా నికి సంబంధంలేదు. వాయువు ఎక్కువగా రావటానికి కడుపులోని పాలు ఎన్‌జైముల ప్రభావంవల్ల ఫెర్మెంట్ చెందటం ముఖ్యకారణం. దీనికి లాక్టిసిన్ అనే మందుని పాలలో వైద్యుల సలహా ప్రకారం కలిపి వాడండి.

### వి. కె ఆర్ ఒంగోలు

నా వయస్సు 22 సం॥లు. నాకు 4 సం.లనుండి ఇస్నోఫీలియా ఉన్నది. అప్పుడప్పుడు దగ్గు, జలుబు వస్తుంది. ఇవి వచ్చినప్పుడు మందులువాడితే తాత్కా లికముగ తగ్గుతుంది. తరువాత వస్తూ వుంటుంది. దీనికి శాశ్వత నివారణోపాయములేదా?

ఇస్నోఫీలియా అనేది రోగలక్షణమేగాని రోగం కాదు. శరీరంలో ఏ భాగంలోనైనా అలర్జీ ఉన్నప్పుడు నెత్తురులోని తెల్లకణాల సంఖ్య పెరగటం, వాటి లోని ఒకఅంశమైన ఇస్నోఫిల్స్ సంఖ్య పెరగటం జరుగుతుంది. శరీరంలోని అలర్జీకి గల కారణాన్ని కనుగొని దానికి చికిత్స చేయించుకొంటేగాని ఈసంఖ్య తగ్గదు. అప్పుడే ఈ రోగానికి శాశ్వతనివారణ లభి స్తుంది.

### ఎస్. ఆర్. కె. గుడివాడ

నావయస్సు 25 సం॥లు. నేను 20 రోజుల క్రితం ఇతర స్త్రీతో కలవటం వల్ల యూరిన్ పోవు నపుడు మంట, చీములాంటిది చుక్కలు చుక్కలుగా పడినది. డాక్టర్ చెప్పిన 'సెప్‌ట్రిన్' మాత్రలు రోజుకి రెండు చొప్పున 6 రోజులు వాడినాను. అప్పటినుండి ఏమీలేదు. దీనికి కారణము, ఇంకా ఏమైనా జాగ్రత్తలు తెల్ప ప్రార్థన.

ఈ రోగం "గనోరియా"ని సూచిస్తున్నది. దీనికి పి.ఎ.ఎం. ఇంజెక్షన్‌గాని, పెనిడ్యూర్ ఇం జెక్షన్‌గాని—వైద్యుల చేత (టెస్ట్‌డోస్ ఇచ్చిన అనంతరం) వరుసగా 15 రోజులపాటు చేయించు కోవాలి. దానితో బాటుగా మాండిలాన్ మాత్రలు రోజుకి రెండు చొప్పున వరుసగా ఆరు రోజులు వాడితే మంచిది.

### పి. ఎస్. హెచ్. కె. దేవరపల్లి

నావయస్సు 19 సం॥లు. నాకు తొడల వద్ద దురద పుట్టి, పుండ్లు అయినవి. డాక్టరు సలహాపై గ్రైసోవిన్ మాత్రలు, ఆయింట్‌మెంట్ దాదాపు రెండునెలలు వాడితిని. అవి తగ్గినట్టేతగ్గి మరల వచ్చినవి. దీనికి నివారణ ఏమిటి?

తొడల వద్ద దురద ఉన్నప్పుడు 'గ్రైసోవిన్' మాత్రలు రోజుకి 7 చొప్పున 10 రోజులపాటు లోనికి తీసుకొంటూ, పైపూతగా కెనలాగ్—ఎన్ ఆయింట్‌మెంట్ వాడాలి. ఒక్కోసారి మరో 10 రోజులు ఈ మాత్రలను వాడవలసిన అవసరం ఉంటుంది. అదే సమయంలో అండర్ వేర్ మొదలయిన గుడ్డలను వాషింగ్ సోడాలో ఉంచి ఉడకబెట్టిన తర్వాతనే తిరిగి వాడవలసి ఉంటుంది లేకపోతే ఈ ఫంగస్ గుడ్డలకి అంటుకొని మరల అదే విధంగా దురద వచ్చే అవకాశం ఉన్నది.

### పి. ఎచ్. ఎస్. ఆర్ ఖమ్మం

నా వయస్సు 40 సం॥లు. నాకు రెండు మూడు నెలల నుండి దగ్గు, ఆయాసము ఎక్కువగా వస్తు చున్నవి. రాత్రిళ్ళు దగ్గు ఎక్కువగా వచ్చుచున్నది.

ఈ లక్షణాలు "ఆస్తమా" రోగాన్ని సూచి స్తున్నాయి.

ఈ రోగానికి ఏదైనా అలర్జీ ముఖ్యకారణం అవుతుంది. ఏదైనా ఆహార పదార్థానికిగాని, గాలి మార్పులకిగాని, బూజు మొదలయిన వాటివల్ల గాని ఈరోగం రావచ్చును.

ఈ రోగం ఉన్నవారు ఎఫిడ్రిన్, టెడ్రాల్, ఫైడ్రాల్ ఎస్ ఎ మొదలయిన మాత్రలను వైద్య సలహా ప్రకారం వాడవలసి ఉంటుంది. మీరు ముందుగా ఛాతీ—X—రే తీయించుకొని రోగ నిర్ధారణ చేయించుకోవటం అవసరం.

**తెల్లవారింది శారదమ్మ అయిదుగంటలు కాకుండానే నిద్రలేచింది. ముఖం కడుక్కొని, కాఫీకి నీళ్లుపడేసి కూతురి గదిలోకి వెళ్లింది.**

# పద్మావతిపెళ్లి

### చిత్రపు హనుమంతరావ్



పద్మావతి గాఢ నిద్రలో వుంది. నిద్రలో కూడా ఆమె ముఖంలో ప్రసన్నత వుంది; చిరునగవుంది. నుదుటి మీద ముంగురులు పడి ఆమెకొక వింత అందాన్ని ఇస్తున్నాయి. చీర కొద్దిగా తొలగి ఆమె తీర్చిదిద్దిన అవయవ సౌష్ఠవాన్ని కొద్దిగా బహిర్గతం చేస్తున్నది. శాంతమ్మ కొద్దిక్షణాలు కూతురి వైపు చూస్తూ మంచంమీద కూర్చుంది ఆవిడకు కూతురిపై ప్రేమాభిమానాలు పొంగి పొర్లాయి ఆమె కూతురి కురులు సరి దిద్దింది; తొలగిన చీరను సరిదిద్దింది. తన కూతురికి ఏంతక్కువ ? రూపమా ? గుణగణాలా ? అవేమీకావు మరి చూసుకుని వెళ్ళిన వాళ్ళు ఎందుకు ఒప్పుకోలేదు ? ఆ డాక్టరీ చదువు 'డాక్టరుని చేసుకోవడమా?' అని వెనక్కి తగ్గారు ఆ చదువు చదవక పోతే తేలిగ్గా పెళ్ళయిపోయేది. పిల్లా పాపలతో సుఖంగా ఉండేది. ఆ చదువు మన పిల్లకి పద్మని ఎంతగా చెప్పినా ఆయన విన్నారు కాదు పిల్ల ముచ్చటపడు తోందన్నారు. తను దాని ముద్దూ ముచ్చటా కోరక వద్దందా ? ఫలితం-ఆ చదువు దాని పెళ్ళికి ప్రతిబంధకమైంది. చూసుకుని వెళ్ళినవాళ్ళు మరో సంబంధం చూసుకో మని వ్రాసినప్పుడు దాని ముఖాన్ని చూస్తే గుండె తరుక్కుపోతుంది ఒకటి రెండు సార్లు తన గుండెల్లో ముఖాన్ని దాచేసుకుని కళ్లనీళ్లు పెట్టుకుంది. దానికి మాత్రం లోపల బాధ వుండదూ ? అయితే 'పేషంట్ల'ను చూస్తే అన్నీ మరచి పోతుంది. తను మాత్రం మరచిపోలేదు.

కూతురి నిద్ర చెడగొట్టడం యిష్టం లేక శాంతమ్మ లోపలికి వెళ్ళింది. కాఫీ కలిపి, తను త్రాగి కూతురికి 'ఫ్లాస్కు'లో పోసింది. ఆ తర్వాత కుంకుడు కాయలు కొట్టసాగింది. ఇంతలో పని మనిషి వచ్చింది

"ఏటమ్మగారూ పొద్దుటే కుంకుడు కాయలు కొడుతున్నారు ?" అంది.

"అమ్మాయికి తలంటు పొయ్యాలే..."

"ఏటండ విసేషం ?"

శాంతమ్మ చిరుకోపం తెచ్చుకుంది.

"నీకన్నీకావాలి ... సాయంత్రం అమ్మాయిని చూసుకోడానికి పెళ్ళివారొస్తు న్నారు. ముందు 'బాయిలర్' అంటించు నీతో మాట్లాడుతూ కూర్చోడానికి నాకు టైములేదు."

పని మనిషి నవ్వుకుంటూ పనికుపక్ర మించింది.

వరండాలో 'పేషంట్లు' ఆమెకోసం ఎదురు చూస్తున్నారు. వాళ్లను ఓ అరగంటలో పంపేసి లోపలికి వచ్చింది.

శాంతమ్మ కూతురికి తలంటు పోసింది. ఆ తర్వాత జుట్టు ఆరబెట్టి సాంబ్రాణి పొగవేసింది.

భోజనాలయ్యాక శాంతమ్మ ఎదురింటి

పద్మావతి నిద్ర లేచేసరికి ఆరున్నర గంటలయింది. ముఖం కడుక్కొని కాఫీ త్రాగింది.

"తలంటు ఇప్పుడే పోసుకుంటావా ? కాస్సేపున్నాక పోసుకుంటావా తల్లీ" అంది శాంతమ్మ.

"కొద్దిమందే 'పేషంట్లు' ఉన్నారమ్మా వాళ్ళను పంపేసి అరగంటలో వస్తాను ... ఆ తర్వాత నీ యిష్టం వచ్చినంతసేపు తలంటు పోద్దువుగాని" అంది పద్మావతి.

ఏడున్నర దాటాక బట్టలు మార్చుకుని ముందు గదిలోకి వెళ్ళింది. అప్పటికే

**పెద్దకథ 2 వ భాగం**

రామచంద్రయ్యగారికి కబురు పంపింది. 'ఏవమ్మా కబురు పంపావు...' అంటూ వచ్చారాయన.

"ఏమీలేదు అన్నయ్యగారూ సాయంత్రం అమ్మాయిని చూసుకోడానికి పెళ్ళివారొస్తు న్నారు. మగదిక్కులేని యిల్లు కద... ఆ టైముకి మీరు వస్తారేమోనని..."

"అయ్యో ఎంతమాట శాంతమ్మా ... తప్పకుండా వస్తాను. మా ఆవిడ్ని నీకు సాయం చెయ్యడానికి పంపుతాను ఇంతకీ పెళ్లివారిది ఏ వూరు? ఎవరి తాలూకు ?"

"అవేమీ తెలియవు అన్నయ్యగారూ... అతడు మద్రాసులో ఉద్యోగం చేస్తున్నాడు. అంతకు మించి మా తమ్ముడు మరేమీ వ్రాయలేదు"

"మనంవెళ్ళి వాళ్లను తీసుకురావద్దా ?

# పద్మావతి పెళ్లి

వాళ్ళు ఎక్కడ వుంటున్నారో తెలియనిదే ఎలా ?''

''ఏంచేస్తాం మరి ? పొద్దున్న అతడు ఈ వూరు వచ్చి వుంటాడు వాళ్ళు నాలుగూ అయిదుగంటల మధ్య వస్తారని మాత్రమే వ్రాశాడు.''

''సరే అయితే మరి... అన్నట్లు అమ్మడే దమ్మా ఓసారి పిలువ్'' ఆ సమయాన పద్మావతి జట్టు చిక్కు తీసుకుంటోంది. జుట్టు వెనక్కి వేసుకుని, 'పిలిచారా మామయ్యా' అంటూ వచ్చింది.

రామచంద్రయ్యగారు ఆమెవైపు చూసి, ''నీకు పెళ్ళి కళ వచ్చేసింది డాక్టరమ్మా'' అన్నారు.

పద్మావతి ముఖం సిగ్గుతో ఎర్రబడింది. ''ఫోండి మామయ్యా ఈ మాట చెపడానికే పిలిచారా ?'' అంటూ లోపలకు వెళింది.

రామచంద్రయ్యగారు నవ్వేరు శాంతమ్మ నవ్వుతూ, ''మీ మాట చలవ వల్ల ఈ సంబంధమైనా కుదిరితే అంతే చాలు'' అంది.

''అదేమిటమ్మా శాంతమ్మా అమ్మడి పెళ్లి గురించి బెంగపడకు, అమ్మడికేం తక్కువ ? అందాలభరిణె, సుగుణాలరాశి. అమ్మడిని భార్యగా పొందేవాడు ఎన్నో పూజలు చేసి వుండాలి దానికి రాజాలాంటి సంబంధం కుదుర్తుంది చూడు.''

రామచంద్రయ్యగారూ, వెంకట్రామయ్య గారూ చిన్నప్పుడు కలిసి చదువుకోవడమే కాదు. ఉద్యోగరీత్యా ఒకే డిపార్టుమెంటులో పని చేశారు; ఎదురెదురు ఇళ్ళు కొనుక్కున్నారు. వాళ్ళిద్దరూ ప్రాణస్నేహితులు.

అప్పుడప్పుడు రామచంద్రయ్యగారు సరదాకి పద్మావతితో ''నీ దగ్గర మందు తీసుకోవాలని వుందమ్మడూ'' అంటారు.

''అదేం వింతకోరిక మామయ్యా... డాక్టరు అవసరం రాకూడదని అందరూ కోరుకుంటారు. నాదగ్గరే కాదు, మరే డాక్టరు దగ్గరా మందు తీసుకోవాల్సిన అవసరం నీకు రాకూడదు'' అంటుంది.

''అదేం దుర్బుద్ధి ?'' అంటారాయన.

పద్మావతి సమాధానం చెప్పదు; పదేపదే నవ్వుతుంది! రామచంద్రయ్యగారు ఎప్పుడైనా జలుబో దగ్గో వస్తే 'హోమియోపతి' మాత్రలు వేసుకుంటారు కాని, 'అలోపతి' మందులు మాత్రం తీసుకోరు!

పద్మావతిని ఎవరైనా చూసుకోడానికి వస్తే అయన ఆవేళకు హాజరు కావాల్సిందే! అబ్బాయిని తరచి తరచి చూసి, 'అమ్మడికి సరైన జోడియేనా ?' అని పదిసార్లు ఆలోచిస్తారాయన డాక్టర్ను కట్నాలు, కాకపోతే అంతకు మించి కానుకలూ అడిగి నప్పుడు, 'వాళ్ళు చదివిన చదువే పిల్లా చదివిందని ఆలోచించరేం ?' అనుకున్నారు. తక్కిన వాళ్ళు తమ అనంగీకారాన్ని తెలిపి నప్పుడు నిర్ఘాంత పోయారు. 'ఆడది పెద్ద చదువు చదివితే ఓర్వలేని వాళ్ళు...డాక్టరుని చేసుకునే ధైర్యంలేని పిరికివాళ్ళు...' అనుకున్నారు. నిజానికి వాళ్ళు పద్మావతిముందు తీసి కట్టే. శాంతమ్మ దిగులుపడితే 'ఏందు కమ్మా విచారిస్తావ్ ?...గొగ్గేదో మాణిక్య మేదో తెలుసుకోలేని మూర్ఖులు...డాక్టరీ చదివిందనగానే అహమూ, గర్వమూ వుంటాయని వాళ్ళభయం...అంతే కాదు ఆడది పెద్ద చదువు చదివితే ఓర్వలేని సంకుచిత మనస్తత్వం కలవాళ్ళు...అలాంటి సంబంధం అమ్మడికి కుదరక పోవడమే మంచిది' అన్నారాయన.

రామచంద్రయ్యగారు లేచారు.


''కాస్త కాఫీ తీసుకుని వెడుదురుగాని కూర్చోండి అన్నయ్యగారు...'' అంది శాంతమ్మ.

వద్దమ్మా...భోజనం చేసి గంట కూడా కాలేదు...నేనువెళ్ళి మాఆవిడ్ని పంపిస్తాను'' అన్నారు ఇంటికి దారి తీస్తూ.

రామచంద్రయ్యగారి భార్య సీతమ్మ వచ్చింది. ఆవిడా, సీతమ్మా కలిసి ఓ స్వీటూ, ఓ హాటూ చేశారు శాంతమ్మ పనిమనిషిని పంపి మల్లెపువ్వులు తెప్పించింది. సీతమ్మ దండ గుచ్చింది.

మూగున్నర అయ్యే సరికల్లా పద్మావతి స్నానం చేసి, ముఖానికి నాజూగ్గా పౌడ రద్దుకుని, నుదుట తిలకం దిద్దుకుంది. ఓ లేతాకు పచ్చరంగు చేనేత చీర కట్టుకో బోతూంటే, శాంతమ్మ పట్టుచీరజాకెట్టు తీసియిచ్చి కట్టుకోమంది. పద్మావతి తల్లి మాటకు ఎదురు చెప్పలేదు. అవేకట్టుకుని, చేతులకు రెండేసి బంగారుగాజులూ, మెడలో సన్నని ఒంటిపేట గొలుసు వేసుకుని అద్దం దగ్గరకు వచ్చినిలబడింది.

కూతురి ముస్తాబు ఎంతవరకూ వచ్చిందో చూద్దామని వచ్చిన శాంతమ్మ ఆమెను చూస్తూ కొద్ది క్షణాలు నిలబడి పోయింది. తన కూతురిది ఎంత కళయిన ముఖం...ఎంత నిండైన విగ్రహం...పెళ్లి కూతురి కళ వచ్చేసింది! పద్మావతి దగ్గరకి



# పద్మావతి పెళ్లి

వెళ్ళి 'లక్ష్మీదేవిలా కళ కళ్ళాడిపోతున్నావ తల్లి' అంది. పద్మావతి సిగ్గుపడి ఆవిడ గుండెల్లో ముఖాన్ని దాచేసుకుంది. 'ఉండవే తల్లీ...చీరనలుగుతుంది...జుట్టురేగింది సరి చేసుకో...నేను చీర మార్చుకుని వస్తాను...' అంది.

పద్మావతి మోనె రాయకుండా వదులుగా వేసుకున్న జడ సరిచేసుకుంది. సీతమ్మ ఆమె జడలో మల్లెల దండ తురిమింది.

పద్మావతి మాసపత్రిక చూస్తూ కుర్చీలో కూర్చుంది.

నాలుగయ్యే సరికల్లా రామచంద్రయ్యగారు మడత బట్టలు వేసుకుని వచ్చి వరండాలో కుర్చీలో కూర్చున్నారు.

పద్మావతి పత్రిక చూస్తూ కూర్చున్నదన్న మాటేగాని, ఆమె మనసు మాత్రం దానిపై లగ్నం కాలేదు. రాబోయే పెళ్ళికొడుకును గురించిన ఆలోచనలు ఆమె మనసు నంతనూ ఆక్రమించుకున్నాయి. అతడు అందగాడేనా? అతడికి తను నచ్చుతుందా?

శాంతమ్మ అప్రుత క్షణక్షణానికి హెచ్చుతోంది. చిసు చిటుకుమంటే చాలు, పెళ్ళివారొస్తున్నారేమోనని గుమ్మం వైపుతొంగి చూస్తోంది. 'అమ్మాయిని తీసుకురమ్మని ఆయన ఎప్పుడు పిలుస్తారా ?' అనిసీతమ్మ ఎదురుచూస్తోంది.

అయిదయింది. రావాల్సిన పెళ్ళికొడుకు రాలేదు. రామచంద్రయ్యగారికి ఏమీపాలు పోలేదు. 'అమ్మాయి డాక్టరని రామం చెప్పలేదేమో ?... ఊరొచ్చాక తెలిసి, అమ్మాయిని చూడడ మెందుకనిరాలేదేమో' అనుకోసాగింది శాంతమ్మ.

పద్మావతి ముఖంలో మందస్మిత రేఖలు మాయమైనాయి 'అతడెందుకు రాలేదు ?' తను 'డాక్టరని' తెలిసిరాలేదా ?' అన్న ఆలోచనలు ఆమెమనసు నంతనూ ఆక్రమించుకున్నాయి.

మరో అరగంట చూసి,

"వాళ్ళింక రానట్లేనమ్మా శాంతమ్మా. మరి నేవస్తాను..." అంటూ భారమైన నిట్టూర్పు విడచి, ఇంటికి దారి తీశారు రామచంద్రయ్యగారు. ఆయనవెనుకే సీతమ్మ వెళ్ళింది.

శాంతమ్మ పద్మావతి దిగాలు ముఖాలు వేసకుని కూర్చున్నారు. ఎవరి ఆలోచనలు వాళ్ళని ఇల్లంతా భరించలేని నిశ్శబ్దతతో నిండివుంది. పద్మావతి ఆ నిశబ్దం తను భరించలేక, "గది తలుపులు తియ్యవే సుబ్బులు..." అంది.

వరండాలో కూర్చున్న సుబ్బులు గది తలుపులు తీశాక, బట్టలుమార్చుకోకుండానే 'క్లినిక్' లోకి వెళ్ళి 'మెడికల్ జర్నల్' చదువుతూ కూర్చుంది పద్మావతి. మరో అరగంట గడించిది.

"దండాలు డాక్టరమ్మా"

పద్మావతి యాంత్రికంగా తలెత్తిచూసి, "అలాకూర్చుని చెప్పు. ఏమిటి నీ జబ్బు?" అంది.

"నాక్కాదమ్మా నేను 'ఇంజనీరు' గారి బంట్రోతుని, చిన్నయ్యగారికి జ్వర

## నువ్వు

— పి.వి. కృష్ణారావు

నువ్వు మిస్టిక్  
నీ చైతన్యం ఒక స్పెక్.  
విశ్లేషించి చూస్తే  
అవ్యక్త చైతన్యం అందరిదీ ఒక్కటే,  
నీ ముసుగు లోపల అన్నీ నీడలే.  
యుగాల గతం  
నిన్ను శాసిస్తే,  
ఇన్‌సెక్ట్ భయాలతో  
మానసిక జాడ్యాలతో  
భవిష్యత్తు గురించి కలలు కంటూ,  
'మండలం'లోకి మరుగైపోతావు.

మొచ్చింది. అమ్మగారు మిమ్మల్ని తీసుకు రమ్మన్నారు."

"సరేపద."

"ఉండమ్మా...రిక్షా పిలుస్తాను..."

రిక్షా వచ్చాక పద్మావతి స్టెతస్కోపు చేత బట్టుకుని ఎక్కింది. సుబ్బులు మెడికల్ చెస్ట్ పట్టుకుని రిక్షా ఎక్కి ఆమెకాళ్ళ దగ్గర కూర్చుంది. బంట్రోతు రిక్షా ముందు నడిచాడు.

పద్మావతిని చూస్తూనే రండి డాక్టరుగారు అంటూ స్వాగతం చెప్పింది ఇంజనీరుగారి భార్య. ఆవిడ వయసు దాదాపు ముప్ఫయ్ అయిదేళ్ళు వుంటుంది. ఆవిడ పద్మావతికి పరిచయస్తురాలే తన కోసమో, పిల్లల కోసమో పద్మావతి దగ్గరకు వస్తూనే ఉంటుంది. ఆవిడ లోపలకు దారితీసింది. పద్మావతి అనుసరించింది. వాళ్ళు గదిలో ప్రవేశించడంతో పక్కమీద పడుకున్న అతడు లేచి కూర్చున్నాడు. అతడు పద్మావతి వూహించినట్లు కుర్రాడు కాదు. ముప్ఫయ్యేళ్ళు దాటిన వాడు. ఆరడుగుల భారీ విగ్రహమూ, విశాలమైన కళ్ళు వంపు తిరిగిన నాసికా, తుమ్మెదరెక్కల్లా మీసాలూ చామనఛాయ అయినా చూడముచ్చటైన విగ్రహం అతడిది. నొక్కుల జుట్టు నుదుటి మీదపడి వింత అందాన్నిస్తున్నది పద్మావతి కుర్చీజరుపుకుని కూర్చుని,

"చెప్పండి... ఎప్పట్నుండి జ్వరం..." అంది.

"పొద్దున్న మామూలుగానే భోజనం చేశాడు.

కాసేపు పడుకుని, లేస్తూనే 'జ్వర మొచ్చింది అక్కా...' అన్నాడు. అంది ఇంజనీరుగారిభార్య...

"టెంపరేచర్ చూశారా ?..."

"మూటమూడుంది."

పద్మావతి 'స్టెతస్కోపు'తో అతడిని పరీక్షించింది. అతడివైపు చూసి "చెప్పండి ఎలావుంది మీకు ?..." అంది.

"తలనొప్పి...దగ్గు...జలుబు...కొద్దిగా చలి..."

పద్మావతి 'ప్రిస్క్రిప్షన్' రాసి ఇంజనీరు గారి భార్య చేతికస్తూ

"కంగారు పడాల్సింది లేదు...మామూలు ఫ్లూ జ్వరం ... పైన రాసిన 'టాబ్లెట్లు' మూడేసి గంటల కొకసారి... కింద రాసిన 'కేప్స్యూల్స్' ఆరేసి గంటల కొకసారి ... 'సిరప్'మూడుపూటల ఇవ్వండి" అంది. లేచి పద్మావతి బయటకు నడిచింది. ఆమె గుమ్మం దాటకుండానే,

"డాక్టరుగారూ" అన్నాడు అతడు

పద్మావతి వెనుదిరిగి అతడి వైపు ప్రశ్నార్థకంగాచూసింది.

"కటికలంకణం చెయ్యమంటారా డాక్టరుగారూ ... డైటుసంగతి చెప్పకుండానే వెళ్ళిపోతున్నారు..."

పద్మావతి నవ్వి

"అయామ్ సారీ ... మర్చిపోయాను. 'డైట్' విషయంలో ఆంక్ష లేమీ లేవు తినగలిగినంత 'బ్రెడ్' తినండి తాగ్గలిగి నన్ని పాలు త్రాగండి. 'ఆర్‌యూ సేటిస్‌ఫైడ్ ?" అంది.

"మీది చాలా జాలిగుండె డాక్టరుగారూ"

పద్మావతి నవ్వుతూ బయటకు నడిచింది. ఆమె రిక్షా ఎక్కుతుంటే "రేపు సాయంత్రం వచ్చి చూస్తారుగా ..." అంది ఇంజనీరుగారి భార్య

"అలాగే..." అంది పద్మావతి.

ఆరాత్రి శాంతమ్మకు కంటిమీద కునుకు లేదు కూతురు పెళ్ళి గురించే ఆలోచించింది. ఇక పద్మావతి కూడా పక్కమీద మేను వాల్చిందన్నమాటేగాని నిద్రపట్టింది కాదు. అతడు ఎందుకు రాలేదు ? ఒక విధంగా చూస్తే అతడు ఉత్తముడే. ఎందువల్లా నంటే తనని చూసి వద్దనలేదు!

ఆ మరునాడు సాయంత్రం పద్మావతి ఇంజనీరుగారింటికి వెళ్ళింది ఆ సమయాన అతడు పంచమీద కూర్చుని 'పేషెన్సు' ఆడుతున్నాడు.

పద్మావతి కుర్చీలో కూర్చుంటూ,

"జ్వరం పూర్తిగా తగ్గిపోయినట్టుందే" అంది.

"పొద్దున్న 'టెంపరేచర్' తొంభై తొమ్మిదుంది ఈపూట 'నార్మల్' వుంది. అంది ఇంజనీరుగారి భార్య.

"మందులు అవేనాడండి..."

"ఆ 'టాబ్లెట్లూ', 'కాప్సూల్సూ' మింగలేక పోతున్నాను డాక్టరుగారూ..." అన్నాడతడు కంగారుగా.

పద్మావతి బల్లమీద వున్న మందుసీసా చూసి

"పోన్లెండి... ఈ పూటకి మాత్రం వేసుకోండి..." అంది.

"డాక్టరుగారూ... 'నార్మల్' వచ్చేసింది ఈ పూట భోజనం చెయ్యచ్చునాండి" పద్మావతి నవ్వి.

"రేపొద్దున్న కూడా 'నార్మల్' వుంటే భోజనం చెయ్యండి. చెయ్యమన్నాను కదానని ఆవకాయా, గోంగూర పచ్చడి వేసుకుని తిన కండి. ఒకటి రెండు రోజులు పత్యం చేస్తే మంచిది..." అంది.

ఇంజనీరుగారి భార్య గుమ్మం వరకూ వచ్చింది. పద్మావతి రిక్షా ఎక్కుతూ "నేను రేపు రానవసరం లేదు. పొద్దున్న 'నార్మల్' వుంటే అన్నం పెట్టండి..." అంది.

ఆ మరునాడు ఉదయం పదిగంటలవేళ. పద్మావతి క్లినిక్ లో కూర్చునివుంది. వచ్చిన పేషంట్లు అందరూ వెళ్ళిపోయారు. ఇంజనీరుగారి బంట్రోతు వచ్చాడు. అతడికి 'నార్మల్' వుందని చెప్పి, ఓ కవరు చేతికిచ్చి వెళ్ళిపోయాడు. పైగా పంపేరు జాబోలునను కుంటూ పద్మావతి కవరు చింపింది. దాన్లో ఓ వుత్తరమూ, ఓ చెక్కూ వున్నాయి. అది 'బ్యాంకు చెక్కు' గ్రిండ్లేస్ బ్యాంకు మద్రాసు పారిస్ కార్నర్ బ్రాంచిది. ఆ వుత్తరంసుదీర్ఘమైనది. 'ఏమిటీవుత్తరం?' అనుకుంటూ చదవసాగింది.

"డాక్టరు పద్మావతీ.

మీరు మొన్న సాయంత్రం ఓ డాక్టరుగా వచ్చారు నేను పేషంటుని, మీరు డాక్టరు. అప్పుడే మిమ్మల్ని ప్రప్రథమంగాచూశాను.


'మనసుకు ముఖమే సాక్షి' అంటారు డాక్టరు. ఆ సమయాన మీ ముఖం అతిగంభీరంగావుంది. మీరు దేన్ని గురించో దీర్ఘంగా ఆలోచిస్తున్నారని యిట్టే గ్రహించాను. దేన్ని గురించి ఆలోచిస్తున్నారో కూడా వూహించాను. మిమ్మల్ని అంతగా ఆలోచనల్లో పడేసిన వ్యక్తిని నేనే డాక్టరు...ఆ రోజు సాయంత్రం నాలుగూ అయిదూ గంటల మధ్య మిమ్మల్ని చూడ్డానికి రావాల్సిన వ్యక్తిని నేనే.

ఆ రోజు ఉదయం మద్రాసు నుండి హైదరాబాదు 'ఎక్స్ప్రెస్'లో వచ్చాను. ఉత్తరం పత్తరం లేకుండా హఠాత్తుగా వచ్చిన నన్నుచూసి ఆశ్చర్యపోయిందిఅక్కయ్య భోజనాలయ్యాక తీరిగ్గా కూర్చుని అక్కయ్యకు అసలు విషయం చెప్పాను. మీరు చాలా అందంగావుంటారంది, ఎమ్.డి. పాసయి 'ప్రాక్టీసు', చేస్తున్నా అలా కన్పించరంది, ఉత్తమురాలంది, శాంతమూర్తి అంది.

మీ మామయ్యగారు మిమ్మల్ని గురించి చెబుతూ యింతకుముందు మిమ్మల్ని చూసుకుని వెళ్ళిన వాళ్ళ విషయం చెప్పారు. ఏమీదాచకుండా ఉన్నదున్నట్టు చెప్పిన ఆయనపై గౌరవ భావం కలిగింది. అయితే అందమూ గుణగణాలూ వున్న మిమ్మల్ని వాళ్ళు ఎందుకు వద్దన్నారో అర్థం కాలేదు. దాక్షిణ్య కట్నం కానుకలు చాలకా, తక్కువ వాళ్ళు డాక్టరుని చేసుకోడం సాహసమవు తుందని వద్దన్నారేమో ?

అక్కయ్యను చూసినట్టూ అవుతుంది, మిమ్మల్ని చూడ్డమూ అవుతుందని అని వారం బయలుదేరి హైదరాబాదు వెళ్తున్నట్టు మామయ్యగారికి చెప్పాను. వెంటనే ఆయన 'క్యాలెండరు'చూసి సాయంత్రం నాలుగూ-అయిదు గంటల మధ్య బావుందని చెప్పారు. హైదరాబాదులో అక్కయ్య వున్నట్టు చెప్పలేదు. తిరగడమూ ఆటోరిక్షాల ఖర్చు కూడా యివ్వకోవడమూ షరతామూ నాకు నచ్చదు.

భోజనంచేసి పడుకున్నానో లేదో జ్వరం తగిలింది. సాయంత్రమయ్యేసరికి ఎక్కువైంది. పెళ్ళిచూపులకు రావడం లేదని కబురు పంపుతానంది అక్కయ్య. నేను వద్దన్నాను. డాక్టరుగా మిమ్మల్నే పిలుద్దా మన్నాను దానివల్ల నా వైద్యమూ, మిమ్మల్ని చూడ్డమూ రెండు కార్యాలూ నెరవేరుతాయి. అక్కయ్య సరేనంది. మీకుకబురుపంపడమూ మీరు రావడమూ జరిగింది .మీముఖాన నవ్వు లేదు. పరాకుగా ఆలోచనల్లో వున్నట్టు గ్రహించాను. మిమ్మల్ని నవ్వించడానికి ప్రయత్నించాను. పట్టుచీరతో, మదుట తిలకంతో, తలలో మల్లెలతో మీరెంతో అందంగా వున్నారు. రెండు రోజుల్లో మిమ్మల్ని గురించి నేనొకటి తెలుసుకున్నాను



. B.A సెక్స్ స్పెషలిస్ట్,



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
గృహప్రయోగం వలన నరముల బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము
మొదలగు రోగములకు, వరిబీజ, ఇంద్రియ
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.
రాపూస్ క్లినిక్,
వి.బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన
నారసింహాలేహ్యం
రిజిస్టర్డు ట్రేడ్ మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల)
బలహీనతలను పోగొట్టి శక్తి వృద్ధిని
పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.
పి. వి. ఏ. అండ్ కో.,
పెందేపి 523273 [శ్రీకాకుళం జిల్లా]
క్యాటలాగు ఉచితము కోరినవారికి
ఏజన్సీలు ఇవ్వబడును.





ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి
VIJAYA : MPM

# పద్మావతి పెళ్ళి

డాక్టరు... మీకు అందమేకాదు, రూపానికి తగ్గ మంచి మనసుకూడావుంది నిమ్మల్ని వదన్నవాళ్ళు ఎంతటి అదృష్టహీనులో అర్థమైంది అదృష్టహీనుడికి కళ్ళకు మసకలుకమ్మి మాణిక్యంకూడా బొగ్గులా కన్పిస్తుందట! చాలా కాలంగా నేను అన్వేషిస్తున్న సుందరి మీరేనని మిమ్మల్ని చూసిన తొలిక్షణంలోనే తెలుసుకున్నాను.

నన్నుగురించిచెప్పాలంటే నాఉద్యోగమూ చదువూ మీకు తెలుసు. ఒక అక్కయ్యా, నలుగురు చెల్లెళ్ళు వున్నారు. అందరికీ పెళ్ళిళ్ళయ్యాయి. అక్కకీ, చెల్లెళ్ళకీనేనంటే మితిలేని ప్రేమానురాగాలు. అన్నగా తమ్ముడిగా నా యింటికి పండగకీ పబ్బానికీ వాళ్ళు వస్తూవుండాలి. ఇక ఆస్తిపాస్తులు.. పల్లెటూళ్ళో కాస్త పొలమూ, ఇల్లూ వున్నాయి.

క్లబ్బులకు వెళ్ళే అలవాటు లేదు ఇంటిని ఆరాధించే తత్వంనాది. పెళ్ళయ్యాక నేను ఆలోచించేది నాయిల్లు నా సంసారం నాభార్య మనసులో అనుక్షణమూ నేను వుండాలి... నామనసులో నా భార్య వుండాలి. అప్పుడే అనుబంధం పూవికితావి అద్దిన చందాన వుంటుందేమో ?

నాకు తల్లీతండ్రిలేరు. మీకు ఉన్నదల్లా తల్లి పెళ్ళయిన తర్వాత మీరు, మీ అమ్మ గారూ వేరువేరుగా ఉండాల్సిన అవసరంలేదు. అంతేకాదు ఆవిడ మనతోనే వుండాలని కోరతాను. ఇంటికి పెద్దదిక్కు వుండాలి.

మీరు 'ఎమ్.డి' చదివారు. చదివిన చదువు సార్థకం చెయ్యాలని మీకు వుండచ్చు. ఉండాలికూడా. పెళ్ళయ్యాక మీరు ఇప్పటి లాగే 'క్లినిక్' నడుపుకోవచ్చు.

నేను బ్యాంకిలో ఆఫీసర్ని కావాలంటే హైదరాబాదు ట్రాన్స్ఫర్ చేయించు కోవడం ఏమంత కష్టంకాదు.

డాక్టరు మీరు నాకు నచ్చారు. అయితే మీకు నేను నచ్చానో లేదో తెలియదు! అబ్బాయికి అమ్మాయి నచ్చితేచాలు అన్నది పెద్దవాళ్ళతత్వం. కాబోయే భార్యవిషయంలో మగవాడికి కోరికలున్నట్లే, కాబోయే భర్త విషయంలో స్త్రీకి కోరికలుండచ్చు. మీ మనసులో ఏముందో నాకు తెలీదు. మీరు నచ్చారని కనీసం అక్కయ్యకికూడాచెప్పలేదు. మీకు నేను నచ్చని పక్షంలో మీ అమ్మగారికి కూడా మనం ఒకరికొకరము చూసుకున్నట్లు చెప్పకండి నా వ్యవహారమూ, మీ వైద్యమూ ఓ అందమైన కలగా కలకాలం గుర్తుంచుకుంటాను. మీకు నేను నచ్చిన పక్షంలో మా అక్కయ్యకు కబురు పంపండి. మీ మామయ్య గారికి తెలియపరచండి.

ఇవాళ సాయంత్రం మద్రాసు 'ఎక్స్ప్రెస్'లో వెళ్ళి పోతున్నాను.

మీరు నాకు వైద్యం చేశారు మీకు 'ఫీజు' ఇవ్వాలి అయితే మీ 'ఫీజు' ఎంతో తెలీదు. అందువల్ల 'బ్లాంక్‌చెక్' జతపరుస్తున్నాను. స్వీకరించండి.

సదా మీ శ్రేయస్సుకోరుతూ,
రాజశేఖరం

ఉత్తరం చదివిన పద్మావతి ముఖంలో సిగ్గు మొగ్గలు తొడిగింది. సుబ్బుల్ని తలుపులు వెయ్యమని చెప్పి లోపలికి దారి తీసింది. శాంతమ్మకూతురివైపు చూసింది. ఆవిడకు ఆమె ముఖంలో కొత్త అందాలు కన్పించాయి.

"ఏమిటి తల్లీ... ఆ సంతోషం..."

పద్మావతి తలెత్తి ఒక్కక్షణం తల్లి వైపు చూసి, సిగ్గుతో ముఖం దించేసుకుంది నోరు విప్పక, ఉత్తరం ఆవిడచేతికిచ్చి, గదిలోకి వెళ్ళి పక్కమీద వాలిపోయి తలగడలో ముఖం దాచేసుకుంది.

శాంతమ్మ ఉత్తరంచదివింది. అంతులేని సంతోషంతో కూతురి గదిలోకి వచ్చింది. మంచం మీద కూర్చుని తలనిమురుతూ, "నాకు తెలీకుండానే పెళ్ళిచూపులు అయిపోయాయటే ?..." అంది.

"నాకు మాత్రం ఏంతెలుసమ్మా..."

"ఒక్కసారి లేతల్లీ..."

పద్మావతి లేచికూర్చుని తలదించుకునే, "ఎందుకమ్మా ?" అంది,

"అతడు నీకు నచ్చాడా ?..."

పద్మావతి ఒక్కక్షణం తల్లి ముఖంలోకి చూసి, ఆవిడ భుజంమీదకు వాలిపోయి, "పో అమ్మా..." అంది.

శాంతమ్మ కూతురిని గాఢంగా కౌగిలించుకుని నుదుట ముద్దు పెట్టుకుంది. ఆ తర్వాత "అన్నయ్యగారికి చెప్పి వస్తాను..." అంటూ రామచంద్రయ్యగారింటికి దారి తీసింది. (అయిపోయింది)